క్లుప్తంగా

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత



మహిళలను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ సిపాయి

తిరుపతి కల్చరల్: కుటుంబ వ్యవస్థలో సముచిత స్థానం కలిగిన స్త్రీమూర్తిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రుష్ హాస్పిటల్లో గురువారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 ఏళ్లుగా ఆసుపత్రి అభివృద్ధిలో సహకరిస్తూ, రోగులకు సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సులు, పారిశుధ్య మహిళా కార్మికులను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఘనంగా సత్కరించి అభినందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహిళల గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌరీ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ లీలావతి, రోజా, గీతాంజలి, రేష్మ, దీప, రాణెమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

యువత అభినయ్‌కు అండగా నిలవాలి



అభినయ్‌కు పట్టం కట్టాలని యువతను కోరుతున్న విద్యార్థి విభాగం నాయకులు

తిరుపతి సిటీ: కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డికి అండగా నిలబడాలని ఎస్వీయూ వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక భవానినగర్‌లోని గేట్ కళాశాలలో కొత్తగా ఓటు హక్కు పొందిన యువతతో సమావేశం నిర్వహించారు. అభినయ్‌రెడ్డి గత రెండేళ్లలో తిరుపతిని అభివృద్ధి చేసిన తీరును పలువురు ప్రశంసిస్తున్నారని తెలిపారు. మొదటి ఓటును సరైన వ్యక్తికి వేసి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు పసుపులేటి సురేష్, కిరణ్‌రాయల్, బలరాం, విజయభాస్కర్, సాయిచరణ్, ముని, రాకేష్, ప్రసన్న, వినోద్ పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



పశువైద్య కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జూ క్యూరేటర్ సెల్వం

తిరుపతి మంగళం: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల(ఎస్వీ జూపార్క్)లో గురువారం శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలోని పశు వైద్య కళాశాల విద్యార్థులకు వన్యప్రాణుల పోషణ, సంరక్షణ, ఆహార విషయాలపై జూ క్యూరేటర్ సెల్వం అవగాహన కల్పించారు. పశువైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వారి కోర్సులో భాగంగా జూలోని జంతువులకు సంబంధించిన విషయాలకు డాక్టర్ తోయిబాసింగ్, వాస్, జూ క్యూరేటర్ సెల్వం పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అందరూ సేకరించిన రూ.7500 డీడీ రూపంలో జంతు పోషణ కోసం క్యూరేటర్‌కు అందజేశారు.

ఘనంగా చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు



చీర్ల కిరణ్‌ను సన్మానించి ప్రసాదాలు అందించి ఆశీర్వదిస్తున్న టీటీడీ అర్చకులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు, టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు స్థానిక టీటీడీ పరిపాలనా భవనంలోని ఆయన కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గజమాల, శాలువాలతో సత్కారాలు చేశారు. అర్చకులు వేదాశీర్వాదాలు అందించి సన్మానించారు. చీర్ల కిరణ్ పుట్టినరోజును పురస్కరించుకొని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఉద్యోగ సంఘ నాయకులు చిన్నంగారి సూరి, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణి కుమార్, యుగంధర్ రెడ్డి, నాగరాజు, గోపికుమార్ రెడ్డి, ఈశ్వర్, హేమలత, రేఖ, వంశీ, తులసి, అనురాధ, కొప్పర్తి శివ, చిన్ని పెరుమాళ్ పాల్గొన్నారు.

12న తిరుపతిలో జాబ్ మేళా

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుచానూరు రోడ్డు, పద్మావతీపురం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలోని ఉప ఉపాధి కార్యాలయంలో ఈ నెల 12వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉప ఉపాధి అధికారి ఎస్.వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీలో రిటైల్ ట్రైనీ/ఫార్మాసిస్ట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఏదేని డిగ్రీ, ఎంఫార్మసీ, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ విద్యార్హత కలిగి పాల్గొనాలని కోరారు.

చారిత్రాత్మక జ్ఞాపకాలను కాపాడుకుందాం

- 14వ శతాబ్దంలో శ్రీవారి దర్శనార్థం వెళ్లే భక్తుల కోసం తవ్విన కుంట బావి
- రూ.1.50 కోట్లతో కృష్ణమనాయుడు కోనేరు ఆధునీకరణ
- చెన్నారెడ్డి కాలనీలో ఆధునీకరించిన కోనేరు ప్రారంభం
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



కృష్ణమనాయుడుకోనేరును ప్రారంభిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్లు

తిరుపతి మంగళం : చారిత్రాత్మక జ్ఞాపకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో ఆధునీకరించిన కృష్ణమనాయుడు కోనేరును ఆయన గురువారం మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటి మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం వివిధ కళాకృతులతో వేసిన పెయింటింగ్‌లతో పాటు ఆధునీకరించిన కోనేరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ 14వ శతాబ్దంలో తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులకు తాగునీటిని అందించడం కోసం ఓ మహానుభావుడు చెన్నారెడ్డికాలనీలో ఈ నీటి కుంటను తవ్వించారన్నారు. ఆ తర్వాత రుయా ఆస్పత్రి వద్ద ఒకటి, గాలి గోపురం వద్ద, కాలిబాటలోని లక్ష్మీనరసింహ ఆలయం వద్ద మరో కుంట ఉండేదన్నారు. అటువంటి చరిత్రాత్మక కుంటలను పరిరక్షించుకోవాలనే ఉద్దేశంతో చెన్నారెడ్డి కాలనీలోని పాడు పడిపోయి, శిథిలావస్థకు చేరుకున్న కృష్ణమనాయుడు కోనేరును తిరుపతి కార్పొరేషన్ నిధులు రూ.1.50 కోట్ల వ్యయంతో ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కోనేరును ఆధ్యాత్మికంగా నిర్వహించేందుకు ఇస్కాన్ టెంపుల్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. అదేవిధంగా టీటీడీ నిధులతో గాలిగోపురం, లక్ష్మీనరసింహ ఆలయాల వద్ద ఉన్న పురాతన బావులను ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుణీత, తిరుపతి మునిరామిరెడ్డి, వరికుంట్ల నారాయణ, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డీఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు బొగ్గుల వెంకటేష్, పెరుగు బాబు యాదవ్, శ్యామల, అరుణ్ కుమార్, వెంకటేష్ రాయల్, తాళ్లూరి ప్రసాద్, కంకణాల రమేష్, తలారి రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక ఒత్తిడి దూరం



యోగాసనం వేస్తున్న జిల్లా కలెక్టర్, జేసీ తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: యోగా సాధనతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టరేట్ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన యోగాసనాల కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు వారి దైనందిన జీవితంలో ఇటు ఉద్యోగం రీత్యా, అటు కుటుంబ రీత్యా మానసిక ఒత్తిడికి లోనవుతుంటారని తెలిపారు. వాటిని అధిగమించేందుకు ప్రతి రోజూ ఒక గంట యోగా, ధ్యానం సాధన చేయడంతో ఒత్తిడిని జయించడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తెలిపారు. దీనికోసమే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు నిర్వహించే ఈ యోగా సాధన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనాలని కలెక్టర్ కోరారు. అనంతరం ఉద్యోగులతో పాటు ఆయన యోగాసనాలు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, డీఆర్ఓ పెంచల కిషోర్, ఎస్‌డీసీలు భాస్కర్‌నాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, మురళి, కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

సారంగపాణి ప్రాజెక్టు ప్రారంభం శుభపరిణామం



సంకీర్తనల సీడీలను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, సినీ సంగీత గాయని పి.సుశీల, శ్వేత సంచాలకులు భూమన్ తదితరులు

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి(అలిపిరి): శ్రీమహా విష్ణువు అవతారమైన శ్రీవేణుగోపాల స్వామివారిపై ప్రముఖ వాగ్గేయకారుడు సారంగపాణి అద్భుతమైన కీర్తనలు రచించి స్వరపరిచారని, మరుగునపడిన వాటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ... సారంగపాణి పేరిట ప్రాజెక్టును ప్రారంభించడం శుభపరిణామమని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి శ్వేత భవనంలో గురువారం సాయంత్రం ప్రముఖ సినీ సంగీత గాయని, పద్మభూషణ్ అవార్డు గ్రహీత పి.సుశీలతో కలిసి చైర్మన్ సారంగపాణి ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర స్వరపరిచిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ద్విపద శ్రీభాగవతం సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కార్వేటినగరం ప్రాంతంలో నివశించిన 17వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవి, కర్ణాటక సంగీత స్వరకర్త సారంగపాణి వేణుగోపాలస్వామివారిని కీర్తిస్తూ తెలుగు, సంస్కృత భాషల్లో సుమారు 5 వేల కీర్తనలు రచించారని తెలిపారు. ప్రస్తుతం 500 కీర్తనలు మాత్రమే లభ్యమవుతున్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న కీర్తనలను స్వరపరచడంతోపాటు నూతన కీర్తనలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ ప్రాజెక్టు కృషి చేస్తుందన్నారు. గాలి గోపురం, మోకాలిమెట్టు, ఏడో మైలు అంజనేయస్వామివారి విగ్రహం వద్ద నిత్య సంకీర్తనార్చన చేసేందుకు గత బోర్డు సమావేశంలో నిర్ణయించామన్నారు. సినీ గాయని పి.సుశీల మాట్లాడుతూ సారంగపాణి కీర్తనలు అమోఘమైనవని, వారి పేరిట ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. అనంతరం పలు మధురగీతాలను వారి వినసొంపైన స్వరంతో ఆలపించారు. శ్వేత, తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు డైరెక్టర్ భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ 300 ఏళ్ల తరువాత కొంత మంది కళాకారులు సారంగపాణి కీర్తనలను వెలుగులోకి తెచ్చారని, ఇంకా చాలా కీర్తనలు అందుబాటులోకి రావాల్సి ఉందన్నారు.

అశ్వవాహనంపై సోమస్కంధుడు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం రాత్రి సర్వాంగసుందర అలంకార ప్రియుడై శ్రీసోమస్కంధమూర్తి అశ్వవాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. గజరాజులు ముందు కదులుతుండగా, కళాబృందాల కోలాటాలు, భజనల నడుమ స్వామివారి గజవాహన సేవ కోలాహలంగా నిర్వహించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు స్వామివారు కల్పవృక్షవాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలోని మండపంలో అర్చకులు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజు శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి నందివాహనంపై విహరించారు.



కల్పవృక్షవాహనంపై...

నేడు పార్వతి కల్యాణం నాటక ప్రదర్శన

తిరుపతి కల్చరల్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టీటీడీ సహకారంతో కోనేటి సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు కపిలతీర్థంలో పార్వతి కల్యాణం నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసినవారితో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ నూతన కమిటీ గురువారం ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి రెండేళ్లుగా ఆలయ చైర్మన్,సభ్యులుగా కొనసాగిన కమిటీనే రెండో సారి కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి నూతన ఆలయ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. రెండోసారి ఆలయ చైర్మన్‌గా కట్టా గోపి యాదవ్, కమిటీ సభ్యులుగా టి.వెంకటేశ్వరరావు, ఎం.హరినాథ్‌రెడ్డి, టి.రమణమ్మ, వి.క్రిష్ణమ్మ, పి.ధనశేఖర్, వి.గీత, ఎస్.భారతి, సీహెచ్.సుజాతలు ప్రమాణస్వీకారం చేశారు. మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ ఈవో కె.మమత, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

- అభివృద్ధి చేశాకే ఓట్లు అడుగుతున్నా.. ఆశీర్వదించండి
- ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మకండి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ఎన్నడూ లేనంతగా తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దామని తిరు పతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని 6, 7, 8, 31, 45వ డివిజన్లతోపాటు ఆడిటర్స్‌తో గురువారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఏ ప్రాంతంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించినా స్థానిక ప్రజలు భూమన అభినయ్‌ని అక్కున చేర్చుకుని ఆత్మీయతను పంచుతూ గజమాలలతో సత్కరించి స్వాగ తిస్తున్నారు. తిరుపతిలో ఎన్నడూ జరగనంతగా అభివృద్ధి చేసిన ఘనత అభినయ్‌దేనని స్థానిక ప్రజలు అభినందించారు. అభినయ్‌రెడ్డి మాట్లా డుతూ గత ఏ ప్రభుత్వాలకు సాధ్యం కాని విధంగా రూ.1700 కోట్లతో తిరుపతి నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయగలిగామంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఆ ఘనత దక్కుతుందన్నారు. తిరుపతిలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించామన్నారు. ఇక ఫ్రీలెఫ్ట్‌లు, ప్రధాన కూడళ్ల ను విద్యుత్ అలంకరణలతో తిరుపతి రూపురేఖలే మార్చామన్నారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చనున్నట్లు తెలిపారు. అందుకోసం తిరుపతి నగరంలో 5వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఐటీ హబ్ తీసుకొచ్చి తిరుపతిలో నిరుద్యోగులు అనేవారే లేకుండా చేస్తామన్నారు. అందరూ ఎన్నికల సమయంలో ఓట్లు వేసి గెలిపిస్తే అవి చేస్తాం, ఇవి చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతారన్నారు. అయితే తాము అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామన్నారు. జగనన్న చేసిన మంచిని గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొచ్చి ఓట్లు అడిగేందుకు వచ్చే మాయగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల్లో కొన్నైనా అందించగలరా అని ప్రశ్నించారు. వారికి అబద్ధాలు చెప్పడం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, డాక్టర్ అనీష్ కుమార్‌రాయల్, చిమట రమేష్, పార్టీ నాయకులు ఊతుకుంట మోహన్, బొమ్మగుంట రవి, బండ్ల చంద్రశేఖర్‌రాయల్, రాజేంద్ర, వర్మ, మునిరత్నం, శివ వెంకటరమణరాజు పాల్గొన్నారు.

రేపు షాదీమహల్ ప్రారంభోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఇమామ్ సాహెబ్

తిరుపతి కల్చరల్: ముస్లింల శుభకార్యాలకు అనువుగా చక్కటి సదుపాయాలతో నూతనంగా నిర్మించిన షాదీమహల్ ఫంక్షన్ హాల్, డైనింగ్ టేబుల్ శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆహ్వాన కమిటీ సభ్యులు కో–ఆప్షన్ సభ్యుడు షేక్ ఇమామ్ సాహెబ్, ఎస్.ఖాదర్‌బాషా, షాదీమహల్ కమిటీ చైర్మన్ గఫార్ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తిరుపతిలోని అన్ని మసీదుల ముత్తవల్లీలు, ముస్లిం మేధావులు, ముస్లింలంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. గత పాలకులు తమను ఓటు బ్యాంకుగా వినియోగించుకొని తద్వారా రాజకీయ లబ్ధి పొందారు తప్ప ముస్లింల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి యావత్ ప్రజానీకానికి సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు ముస్లింల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఇదే రీతిలో తిరుపతి నగరంలో ముస్లింలపై ఎంతో ఆత్మీయతతో మెలుగుతూ వారికి రాజకీయంగా, సామాజికంగా ఎదుగుదలకు భూమన కుటుంబం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహ్మద్ ఖాసీమ్, చాంద్‌బాషా, ఇమ్రాన్‌బాషా, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

హేమలతకు పద్మావతి అవార్డు



పద్మావతి అవార్డు స్వీకరిస్తున్న హేమలత


తిరుపతి కల్చరల్: టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ డైరెక్టర్‌గా, టీటీడీ పద్మావతి మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలిగా విశేష సేవలు అందిస్తున్న బి.హేమలతకు పద్మావతి అవార్డు అందుకున్నారు. గురువారం మహతిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు స్వీకరించారు. ఆమెకు అవార్డు రావడంపై సహచర ఉద్యోగులు, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ సభ్యులు, టీటీడీ పద్మావతి మహిళా సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలతో డీపీటీవో

తిరుపతి సిటీ: తిరుపతి–కరకంబాడి మార్గంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. రావాండ్స్ ప్లాస్టిక్ ప్రైవేటు లిమిటెడ్ బిజినెస్ డైరెక్టర్ బి.శశిబిందు సెట్‌విన్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.మురళీకృష్ణ, ఎ.తారకేశ్వర్, కె.రేణుకాదేవి పాల్గొన్నారు.



ఎస్వీసీసీటీలో జ్ఞాపికల ప్రదానం

తిరుపతి అర్బన్: డీపీటీవో చెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. భాస్కర్, నరసింహులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీఅగస్త్యేశ్వర స్వామికి అన్నాభిషేకం


అన్నాభిషేకంలో స్వామివారు

చంద్రగిరి: తొండవాడ సమీపంలోని స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన శ్రీఅగస్త్యేశ్వర స్వామివారి మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్లు ఉదయం కల్పతరువు వాహనం, సాయంత్రం అధికారి నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

జగనన్న పాల వెల్లువ పాడి రైతులకు వరం


సమావేశంలో మాట్లాడుతున్న నవీన్‌రెడ్డి

భాకరాపేట: రాష్ట్రంలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమం పాడి రైతులకు వరమని ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజర్ నవీన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లులో జగనన్న పాల వెల్లువ కమిటీ సభ్యులకు, సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పాల కొలతల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. పాడి రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకూడదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయమన్నారు. పాదయాత్రలో పాడి రైతులకు ఇచ్చిన హామీల్లో ఇదొక్కటి అన్నారు. పాడి రైతులకు జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా లీటరు పాలకు రూ.35 నుండి రూ.70 వరకు కూడా ధర పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో దేవేంద్రబాబు, ఏపీఎం హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా వెంకన్న రథోత్సవం

- నేడు చక్రస్నానంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు


విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం కనుల పండువగా సాగింది. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన గురువారం స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా దివ్యరథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి పట్టుపీతాంబరాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల గోవింద నామస్మరణలతో, రథోత్సవాన్ని లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు రథంపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

అశ్వవాహనంపై వెంకన్న రాజసం..

స్వామివారు అశ్వవాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్లు చెంగ్రాయులు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాటు ఆలయ సిబ్బంది తరపున స్వామివారికి వివిధ రకాలైన పండ్లు, పూలను సమర్పించి, సర్కారు హారతిని అందుకున్నారు.

నేడు చక్రస్నానం..

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన చక్రస్నాన కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 9.45 నుంచి 10 గంటల మధ్య ఆలయ పుష్కరిణిలో అర్చకులు వైఖానస ఆగమోక్తకంగా నిర్వహించనున్నారు. అంతకముందు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు పల్లకీ ఉత్సవం, 8.30 నుంచి 9.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు ఆలయ పుష్కరిణి వద్ద ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేపట్టనున్నారు. రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య జరిగే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

తిరుపతి మంగళం: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల(ఎస్వీ జూపార్క్)లో గురువారం శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలోని పశు వైద్య కళాశాల విద్యార్థులకు వన్యప్రాణుల పోషణ, సంరక్షణ, ఆహార విషయాలపై జూ క్యూరేటర్ సెల్వం అవగాహన కల్పించారు. పశువైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వారి కోర్సులో భాగంగా జూలోని జంతువులకు సంబంధించిన విషయాలకు డాక్టర్ తోయిబాసింగ్, వాస్, జూ క్యూరేటర్ సెల్వం పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అందరూ సేకరించిన రూ.7500 డీడీ రూపంలో జంతు పోషణ కోసం క్యూరేటర్‌కు అందజేశారు.


చిన్నగొట్టిగల్లు సభలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి


ఎర్రావారిపాళెంలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి

మేదరమెట్ల సిద్ధం సభకు తరలివెళ్దాం

- చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాలు సిద్ధం
- జగనన్నే మళ్లీ సీఎం: తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి/భాకరాపేట: సీఎం జగనన్న 'సిద్ధం' సభకు అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల ముస్తాబవుతోందని, ఈ నెల 10వ తేదీన వైఎస్ఆర్ సీపీ సిద్ధం సభను విజయవంతం చేసేందుకు చంద్రగిరి నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలి వెళదామని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి, ఆర్సీపురం మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆయన ఆయా మండల కేంద్రాల్లో సమావేశమయ్యారు. ఈ నెల 10న జరిగే సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక ప్రకటనలు చేయనున్నారని వెల్లడించారు. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎంపీపీలు బాలం యుగంధర్‌రెడ్డి, ఊటుకూరి రెడ్డెమ్మ , సహదేవరెడ్డి, జడ్పీటీసీ స్వరూప, కరుణాకర్‌రెడ్డి,కొండారెడ్డి, నాగార్జునరెడ్డి, చెంగల్‌రెడ్డి, ఖదీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

శివాలయాలకు మైక్‌సెట్లు అందజేత


ఆలయానికి మైక్‌సెట్ వితరణ చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి


ఆలయంలో పూజలు చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని శివాలయాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం మైక్‌సెట్లు అందజేశారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని రాయలచెరువుకట్ట సమీపంలోని శ్రీభవానీ జలకంఠేశ్వర ఆలయం, అనుప్పల్లి పంచాయతీ రేకలచేను గ్రామంలోని శ్రీజన్మస్థల శివాలయం, బొప్పరాజుపల్లి గ్రామంలోని బుగ్గ మల్లేశ్వరస్వామి ఆలయం, కమ్మపల్లి పంచాయతీ పారకాల్వలోని శ్రీనవశక్తి పీఠానికి, దేశూరికండ్రిగ గ్రామ సమీపంలోని శ్రీసిద్ధేశ్వర ఆలయం, రావిళ్లవారి పంచాయతీ బ్రాహ్మణకాల్వలోని శ్రీమునేశ్వర స్వామి ఆలయానికి మైక్ సెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, సర్పంచి టెండూల్కర్, వైఎస్ఆర్ సీపీ నాయకులు యశ్వంత్, భాస్కర్‌యాదవ్, సెంథిల్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల: పలు శివాలయాలకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన సొంత నిధులతో మైక్ సెట్లను సమకూర్చారు. గురువారం పాకాల పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తి రెడ్డి చేతుల మీదుగా ఈ మైక్ సెట్లను సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే మైక్ సెట్లను వితరణ చేశారని పేర్కొన్నారు. మండలంలోని కె.వడ్డేపల్లి, శంఖంపల్లి, చెన్నుగారిపల్లి, పొలినేనివారిపల్లి, పాకాల గాంధీనగర్, రైల్వేక్వార్టర్స్, గాదంకి, గానుగపెంట, చినపాపయ్యగారిపల్లి, మద్దినాయనపల్లి, మల్లేశ్వరస్వామి కొండ, రమణయ్యగారిపల్లి, వల్లివేడు గ్రామాల్లోని శివాలయాలకు మైక్ సెట్లను అందజేశారు.

పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణమే లక్ష్యం

చంద్రగిరి: పల్లెల్లో భక్తి పాటలు వినిపించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయాలకు మైక్ సెట్‌లను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చంద్రగిరి మండలం తొండవాడ, చంద్రగిరి దాసరివీధి, మల్లయ్యపల్లి సహా పలు గ్రామాలలో మైక్‌సెట్‌లను ఆలయ కమిటీలకు గురువారం అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపిన మైక్‌సెట్‌లను ఆయా ఆలయాలకు అందించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రముఖ ఆలయాలకు మైక్‌సెట్స్ అందజేశామన్నారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తొండవాడ ముక్కోటి ఆలయానికి మైక్‌సెట్‌లను అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి


చెన్నుగారిపల్లి శివాలయంలో మైక్‌సెట్‌ను వితరణ చేస్తున్న నాయకులు

మహిళాభ్యున్నతితో దేశాభివృద్ధి


విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్


జ్యోతిని వెలిగిస్తున్న సర్పంచులు కస్తూరి, సునీత, అలివేలు

పాకాల: అన్ని రంగాల్లో మహిళలు అభ్యున్నతి సాధించడంతోనే సంపూర్ణ దేశాభివృద్ధి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మొహిద్దీన్‌బాషా అన్నారు. గురువారం స్థానిక కళాశాలలో మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులకు హేర్‌స్టైల్, మెహిందీ పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. తెలుగు విభాగం సమన్వయకర్త డాక్టర్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ సురేంద్ర, అధ్యాపకులు రమేష్‌కుమార్, మాసిలామణి, చిట్టి కళావతి, మోహన్ బెహారా పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని, అప్పుడే సమాజంలో ఆడమగ అనే తారతమ్యాలు లేకుండా ఉంటాయని పాకాల, దామలచెరువు సర్పంచులు ఎస్.కస్తూరి, సునీత తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ప్రేమ సంఘం మహిళా మండలి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అలివేలు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన సంఘం సొసైటీ సభ్యులందరికి స్టీల్ క్యారియర్లు, పలు రకాల పోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల ఈఓ మోతి, ఎస్ఐ-2 ఇజాక్‌భాషా, పీసీ తులసీ, నజీరా, అయిషా, నవనీత, లావణ్య, గంగ, విజయ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసిద్ధేశ్వర స్వామివారి గ్రామోత్సవం


విశేషాలంకరణలో స్వామి, అమ్మవార్లు

తలకోన(భాకరాపేట): మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తలకోన ఆలయంలో గురువారం ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం నక్షత్ర హోమం కార్యక్రమాన్ని వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. రాత్రి నెరబైలు గ్రామంలో శ్రీసిద్ధేశ్వరి సమేత శ్రీసిద్ధేశ్వర స్వామివార్ల గ్రామోత్సవం(అధికార నంది వాహన సేవ) కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, డప్పులు, పిల్లనగ్రోవులు, తాళాలు, మంగళ హారతుల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఈవో జయకుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకుడె శివప్రసన్నశర్మ పాల్గొన్నారు.

12న తిరుపతిలో జాబ్ మేళా

తిరుపతి ఎడ్యుకేషన్ : పద్మావతీపురం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలోని ఉప ఉపాధి కార్యాలయంలో ఈ నెల 12వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉప ఉపాధి అధికారి ఎస్.వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలోలో రిటైల్ ట్రైనీ/ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు.

సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర


కార్యక్రమంలో మాట్లాడుతున్న తిరుపతి దిశ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దీపిక


మహిళా దినోత్సవ వేడుకకు హాజరైన ఉపాధ్యాయినులు

రామచంద్రాపురం: సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర అని ఎస్వీ యూనివర్సిటీ వైరాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ రంజని, తిరుపతి దిశా ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దీపిక అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్‌బాబు, కరస్పాండెంట్ సుమలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుని సవాళ్లను స్వీకరించాలన్నారు. మహిళల సమగ్ర వికాసానికి, జీవనోపాధులు మెరుగుపరచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ క్రమంలోనే స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయినులను ఎంఈఓలు జయవేలు, మార్కండేయ నాయుడు ఘనంగా సన్మానించారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

- లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు


ప్రమాదంలో బోల్తా పడిన ట్రాక్టర్ ట్రాలీ

చంద్రగిరి: ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొన్న ఘటనలో డ్రైవర్ తీవ్ర గాయాలపాలైన ఘటన పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి తొండవాడ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... చంద్రగిరి నుంచి తిరుపతి వైపుగా బండరాళ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను కర్ణాటక రాష్ట్రం హోసూరు నుంచి తిరుపతి వైపు వస్తున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీ వేర్వేరుగా విడిపోయి బోల్తా పడ్డాయి. ఈ ప్రమాదంలో తిరుపతి రూరల్ మండలం సీ.మల్లవరం పంచాయతీ గాంధీనగర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. రహదారికి అడ్డుగా పడిన బండరాళ్లను రహదారి సిబ్బంది తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గజవాహనంపై సిరులతల్లి


గజ వాహనంపై భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీవారి దేవేరి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు గజవాహనంపై గురువారం రాత్రి భక్తులకు కటాక్షించారు. అమ్మవారి జన్మనక్షత్రమైన ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గురువారం తెల్లవారిజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేక సేవను నిర్వహించి, వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి శ్రీకృష్ణ ముఖమండపంలో స్వామి, అమ్మవార్లకు పాంచరాత్ర ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సమూర్తిని అలంకార మండపానికి వేంచేపు చేశారు. విద్యుత్ కాంతుల నడుమ అమ్మవారికి ఊంజల్‌సేవను నిర్వహించారు. అనంతరం అమ్మవారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గజవాహనాన్ని అధిష్ఠించి, నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

నేడు పార్వతి కల్యాణం నాటక ప్రదర్శన

తిరుపతి కల్చరల్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టీటీడీ సహకారంతో కోనేటి సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు కపిలతీర్థంలో పార్వతి కల్యాణం నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.